VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI MEMBER QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 296, పేజీలు - 08
బుధవారం, ఫిబ్రవరి 7, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## మార్కెట్‌లో దొరికే పండ్లు
# కూరగాయలు ఎంత సురక్షితం.?



- స్టెరాయిడ్స్, హార్మోన్ల తో పండిస్తున్న కూరగాయలు, పండ్లు
- ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న దళారీలు
- ఆక్సిటోన్ వాడకంతో కూరగాయలు పండ్లు తొందరగా ఉబ్బి తాజాగా కనిపిస్తాయి
- విషతుల్యమైన ఆహారం తీసుకోవడంతో తీవ్ర అనారోగ్య సమస్యలు
- ఆక్సిటోన్, హర్మోన్ ల వల్ల మానవుల్లో హర్మోన్ సమతుల్యత లోపించి పునరుత్పత్తి వ్యవస్థకు హని

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మనం రోజు తినే కూరగాయలు, పండ్లు, పాల ఉత్పత్తులు ఎంత వరకు సురక్షితం.? మార్కెట్లలో మనకు పెద్ద పరిమాణాల కూరగాయలు పండ్లు ఎంతో ఆకర్షణీయంగా తాజాగా కనిపిస్తాయి. కానీ ప్రజలు వాటిని కొనుగోలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు మార్కెట్లలో దొరికే పండ్లు కూరగాయలలో ఇంజెక్ట్ చేయబడిన ఆక్సిటోసిన్ హార్మోన్లతో విషపూరితమైనవేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే ఇప్పటికే విషతుల్యమైన వివాదాస్పద ఆక్సిటోసిన్‌ను ఫార్మసీల ద్వారా విక్రయించడంపై కేంద్ర ప్రభుత్వం నిషేధం విధించినప్పటికీ, రాష్ట్రంలోని పాడి, వ్యవసాయ రైతులు, రైతులు తమ పండించే పచ్చి ఉత్పత్తులకు అక్సిటోసిన్ ను ఇంజెక్ట్ చేయడంతో పలు రకాల కూరగాయలు, పండ్లు విషతుల్యమైనను చూడడానికి ఆకర్షనీయంగా తాజాగా కనిపిస్తాయి. కాకర, దోసకాయలు తమాట, బీర, వంటివి పెద్దవిగా తాజాగా కనిపిస్తాయి, ఆక్సిటోసిన్‌ను నిరంతరం ఉపయోగించడం వల్ల మానవులలో కూడా హార్మోన్ల సమతుల్యత లోపించి పునరుత్పత్తి వ్యవస్థకు హాని కలిగిస్తుంది. కాబట్టి తమ పచ్చి ఉత్పత్తులలో ఆక్సిటోసిన్ వాడకాన్ని పూర్తిగా ఆపాలని ప్రభుత్వం రైతులకు తీవ్రంగా హెచ్చరించినప్పటికి పరిస్థితి అదుపులోకి రాలేదు. అలాగే పాడి పరిశ్రమ రైతులు ఎక్కువ పాలను తీయడానికి ఆవులు, గేదెలకు ఆక్సిటోసిన్ ఇంజెక్ట్ చేస్తున్నారు. ఈ విధంగా రాష్ట్రంలో తమ స్వప్రయోజనాల కోసం అత్యంత భయంకరమైన హార్మోన్ లను ప్రయోగిస్తు ప్రజల ప్రాణాలతో చలగాటం ఆడుచున్నారు. ఈ హార్మోన్స్ చాలా మంది రైతులు గుమ్మడికాయలు దోసకాయలు, కర్బుజా కలంగిరి, వంటి కూరగాయలు, పండ్లను బొద్దుగా పెంచడానికి ఉపయోగిస్తున్నారు. వారు తమ కూరగాయలు, పండ్లను ప్రారంభ దశలో ఆక్సిటోసిన్‌తో ఇంజెక్ట్ చేస్తారు, తద్వారా వారి ఉత్పత్తులు వినియోగదారులను ఆకర్షించడానికి సాధారణ సహజ పరిమాణాలతో పోల్చితే పెద్దవిగా, పచ్చగా తాజాగా ఉంటాయి. ఆక్సిటోసిన్ అనేది ప్రాథమికంగా అన్ని క్షీరదాలలో కనిపించే పునరుత్పత్తి హార్మోన్. ఇది ప్రధానంగా మెదడులో న్యూరోట్రాన్స్‌మిటర్‌గా పనిచేస్తుంది, అలాగే స్త్రీ పునరుత్పత్తి, లైంగిక భావోద్వేగ ప్రవర్తనలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇది గ్రామీణ ప్రాంతాల్లోని దాదాపు అన్ని మందుల దుకాణాలలో అందుబాటులో ఉంది. రైతులు ఆక్సిటోసిన్ ఇంజెక్షన్‌లను విచక్షణారహితంగా ఉపయోగించడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందని వైద్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా వరకు ఎరువుల ఖరీదు ఎక్కువగా ఉండడం వల్ల తక్కువ ధరకు లభించే హార్మోన్ ఇంజెక్షన్లు వినియోగిస్తున్నాం. దీంతో కూరగాయలు, పండ్లు త్వరగా ఉబ్బిపోవడానికి దోహదపడుతుందని పలువురు రైతులు తెలిపారు. ఔషధం యొక్క నిరంతర ఉపయోగం వల్ల మానవులలో హార్మోన్ల అసమతుల్యతకు కారణమవుతుందని, జంతువుల్లో పునరుత్పత్తి వ్యవస్థకు హాని కలిగిస్తు వాటి జీవితకాలం తగ్గుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

ఆక్సిటోసిన్ సహజంగా లభిస్తుంది. ఇది తల్లిపాలు ఇతర ప్రసూతి ప్రవృత్తులను సులభతరం చేయడానికి ప్రసవ సమయంలో విడుదల చేయబడుతుంది. ఈ హార్మోన్లు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తాయి. కూరగాయలు పండ్ల ద్వారా కొంత సమయం పాటు తీసుకుంటే మన కూడా ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందని అని ప్రముఖ వైద్యులు హెచ్చరిస్తున్నారు.

రసాయనాలు లేదా హార్మోన్ల సహాయంతో పండించిన పండ్లు, కూరగాయలు తిన్న వెంటనే మానవ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపవు. కాని తరువాత క్రమంగా ప్రభావం చూపుతుందని పోషకాహార నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దురదృష్టవశాత్తు, సాధారణ కూరగాయలు, పండ్లు ఆక్సిటోసిన్‌తో పంప్ చేయబడిన వాటి మధ్య తేడాను గుర్తించడానికి అవకాశమే లేదు. ఆక్సిటోసిన్‌తో పాటు, పండ్లు కూరగాయల రంగులను కృత్రిమంగా పెంచడానికి కాపర్ సల్ఫేట్, త్వరగా పక్వానికి రావడానికి కాల్షియం కార్బైడ్ వంటి ఇతర రసాయనాలు వాడుచున్నారు. ఇవి మానవ ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలను కలిగిస్తున్నాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బోర్డర్ చుట్టూ ఫెన్సింగ్
## - అమిత్ షా కీలక ప్రకటన

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ- ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయాన్ని తీసుకుంది. చొరబాటుదారులను అడ్డుకోవడానికి, రోజురోజుకూ తలనొప్పిగా మారుతున్న ఈ సమస్యను పరిష్కరించడానికీ మార్గాన్ని అన్వేషించింది. అత్యంత సమస్యాత్మక, సున్నితంగా భావించే భారత్-మయన్మార్ సరిహద్దు చుట్టూ ఫెన్సింగ్ నిర్మించాలని నిర్ణయించింది. మయన్మార్‌తో 1,643 కిలోమీటర్ల మేర సరిహద్దులను పంచుకుంటోంది భారత్. మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్.. రాష్ట్రాలతో సరిహద్దులుగా ఉంటోన్నాయి. ఈ నాలుగు రాష్ట్రాలు కూడా మయన్మార్ నుంచి పెద్ద ఎత్తున వసలదారులు, చొరబాట్లను ఎదుర్కొంటోన్నాయనే ఆందోళన



చాలాకాలంగా వినిపిస్తూ వస్తోంది. దీన్ని అడ్డుకోవడానికి ఫెన్సింగ్

6లో ▶

## మరో పాదయాత్రకు
# సిద్ధమైన బండి సంజయ్

- ఈనెల 10 నుంచి బండి సంజయ్ యాత్ర
- విజయ సంకల్ప యాత్రగా పేరు

**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో రాజకీయాలు ఉపందుకున్నాయి. ఓవైపు అధికార పార్టీ గెలుపు జోష్‌ను కంటిన్యూ చేస్తూ మెజార్టీ సీట్లు సాధించేందుకు ప్రణాళికలు రచిస్తుండగా అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇక కేంద్రంలో ఫుల్ జోష్‌లో ఉన్న బీజేపీ పార్టీ తెలంగాణలోనూ కమలం హవా చూపించి అత్యధిక ఎంపీ స్థానాల్లో విజయమే లక్ష్యంగా కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో తన పాదయాత్రతో ఓటింగ్ శాతం పెంచిన బండి సంజయ్ మరో పాదయాత్రతో రంగంలోకి దిగుతున్నారు.

6లో ▶



## ఒక్క అబద్ధం చెప్పలేక ఒక్కశాతం ఓట్లతో
# అధికారం కోల్పోయా

- ఏపీ అసెంబ్లీలో జగన్ సుధీర్ఘ ప్రసంగం
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- వైజాగ్‌ను ఎంపిక చేసుకోవడానికి కారణాలు చెప్పిన జగన్
- అబద్ధం చెప్పలేక ఐదేళ్లు ప్రతిపక్షంలో కూర్చున్నా
- అబద్ధం చెప్పను, అధర్మం చేయనన్న సీఎం జగన్
- విశ్వసనీయతకే విజయమని 2019లో ప్రజలు నిరూపించారన్న జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఒక్క అబద్ధం చెప్పనందుకు అధికారం కోల్పోయానని అన్నారు సీఎం జగన్. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం జగన్ సుధీర్ఘంగా ప్రసంగించారు. అలాగే ఏపీ రాజధానిగా విశాఖను ఎంపిక చేయడానికి గల కారణాలను ఆయన వివరించారు. ఇదే సందర్భంలో రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి అన్యాయం జరిగిందని, హైదరాబాద్‌ను కోల్పోవటంతో ఆదాయం కోల్పోయామని చెప్పుకొచ్చారు.

6లో ▶



## స్మగ్లర్లే పాలకులు,
# స్కీములన్నీ స్కాములే
### - జగన్ సర్కారుపై చంద్రబాబు నిప్పులు



చిత్తూరు (ప్రశ్న న్యూస్) వైయస్సార్సీపీ ప్రభుత్వంలో స్కీములన్నీ స్కాములేనని ఆరోపించారు తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు. చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఏర్పాటు చేసిన 'రా.. కదిలిరా' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి సీఎం జగన్ మానసిక ఆందోళనలో ఉన్నారన్నారు. అన్యాయం చేసిన భస్మాసురుడిని ఓటు ద్వారా భస్మం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరు ఎమ్మెల్యే సీటును ఎర్రచందనం స్మగ్లర్‌కు కేటాయించారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. అన్నమయ్య జిల్లా కేవీ

6లో ▶

## నన్ను.. నా పార్టీని టచ్ చేయడం
# నీతో కాదు

### - రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తొలిసారి స్పందించిన కేసీఆర్

- తనను, పార్టీని కొత్త ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్న కేసీఆర్
- రేవంత్ రెడ్డి కంటే హేమాహేమీలను ఎదుర్కొన్న చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందని వ్యాఖ్య
- తెలంగాణ కోసం తాను ఏనాడూ వెనక్కి పోనన్న బీఆర్ఎస్ అధినేత
- చూస్కుందాం, ఎంతవరకైనా సిద్ధం అన్న కేసీఆర్
- బీఆర్ఎస్‌కు పోరాటం కొత్త కాదు... తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యం
- నల్లగొండలో 13న బీఆర్ఎస్ భారీ బహిరంగసభ




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయాలు ఇంట్రెస్టింగ్‌గా మారుతున్నాయి. ప్రస్తుతం కేంద్రానికి రాష్ట్ర ప్రాజెక్టుల అప్పగింత, కృష్ణా గోదావరి జలాల కేటాయింపుల విషయం లో గత ప్రభుత్వానికి, ప్రస్తుత సర్కారుకు మధ్య మాటల యుద్ధం మొదలైంది. కాగా ఈ విషయాల్లో ప్రజల్లో నెలకొన్న అపోహలకు క్లారిటీ ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేయటమే కాకుండా ఓపెన్ ఛాలెంజ్ కూడా విసిరిన సంగతి తెలిసిందే. అయితే ఎన్నికల తర్వాత అనారోగ్యంతో

6లో ▶

## బాబాయ్‌కు షాక్..
# అబ్బాయికే పార్టీ

- శివసేన తరహాలోనే ఎన్సీపీలో చీలికలు
- రెండు వర్గాలుగా శరద్ పవార్, అజిత్ పవార్
- అజిత్ పవార్ కు అనుకూలంగా ఈసీ నిర్ణయం
- గడియారం గుర్తు కూడా అజిత్ పవార్ వర్గానికే కేటాయింపు

6లో ▶



## ఫ్రీ కరెంట్ స్కీమ్ అమలు
# మార్గదర్శకాలు విడుదల

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆరు గ్యారెంటీల అమలు దిశగా అడుగులు వేస్తోంది కాంగ్రెస్ సర్కార్. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు నెలలు పూర్తవుతోంది. దీంతో ఎన్నికల సమయంలో ఆ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ హామీల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు హామీలు అమలు చేసింది కాంగ్రెస్

6లో ▶




**లక్ష కోట్ల సొమ్ము స్వాహా..**
**మాజీ డిజిపి మహేందర్ రెడ్డిపై సంచలన ఆరోపణలు**

8లో ▶

## మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుపై
# ప్రముఖ కంపెనీల ఆసక్తి
### - సీఎం రేవంత్‌తో భేటీ

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టేందుకు ప్రపంచ వ్యాప్తంగా పేరొందిన కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పలు కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇటీవల లండన్, దుబాయ్ పర్యటనలో ముఖ్యమంత్రి అక్కడి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను పరిశీలించారు. దుబాయ్ లో పలు విదేశీ కంపెనీలు, డిజైన్

6లో ▶



## బిఆరెస్ పార్టీ నాయకులకు
# మతిస్థిమితం లేదు
**- ప్రభుత్వవిప్ అలేరు ఎమ్మెల్యేబీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట(ప్రశ్న న్యూస్)** సీఎం రేవంత్ రెడ్డి పై బాల్క సుమన్ చేసిన వాక్యాలను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. ఖండించారు.యాదగిరిగుట్ట లోని తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన ఆయన రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికే సీఎం రేవంత్ పై బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆరోపించారుకాంగ్రెస్ నేతలపై లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.బీఆర్ఎస్ నేతలు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని తెలిపారు.ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికే నాగార్జున సాగర్ వద్ద గొడవ సృష్టించారని ఆరోపించారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని అన్నారు.

## కొండపైన వర్తక సంఘం అధ్యక్షునిగా
## గడ్డమీది మాధవులు ఏకగ్రీవం ఎన్నిక



యాదగిగుట్ట (ప్రశ్న న్యూస్) యాదగిరిగుట్ట పట్టణంలో కొండ పైన వర్తక సంఘం సర్వ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొండపైన వర్తక సంఘం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొండపైన వర్తక సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొన్నే రమేష్ అధ్యక్షులుగా గడ్డమీది మాధవులు ప్రధాన కార్యదర్శి ఆకుల నర్సింగరావు ఉపాధ్యక్షులు. కీసర బాలరాజ్, వడ్లోజు వెంకటేష్, గుజ్జ శ్రీను. కోశాధికారిగా గుండ్లపల్లి నరసింహ. సహాయ కార్యదర్శిలు గడ్డమీది రాజు, కన్నాయి సుగుణమ్మ. కార్యవర్గ సభ్యులు. కల్వకుంట్ల శేఖర్ సిహెచ్ సంతోష్ రెడ్డి నల్ల వెంకటరెడ్డి జెల్లా భానుచందర్ పబ్బ రామకృష్ణ బెజగం శివకుమార్ సిల్వేరు కిషోర్ యేలకంటి మోహన్ బైరగాని ప్రవీణ్ గడ్డమీది దామోదర్ గొర్ల నవీన్ కుమార్ ఇందిరా గౌరవ సలహాదారులు తడ్క వెంకటేష్, కైరం కొండ నవీన్ పై సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గడ్డమీది మాధవులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలు నుండి కొండపైన వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాము. కొండపైకి చేరుకున్న భక్తులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా, దేవస్థానంకు ఆటంకం కలిగించకుండా వ్యాపారం కొనసాగిస్తున్నాము. ఆలయ అభివృద్ధిలో సహకరిస్తూ ఉమ్మడిగా వ్యాపారం చేస్తున్నాం. కొండపైన వర్ధక సంఘం వ్యాపారస్తుల సమస్యలను త్వరగా పరిష్కరించి సంఘముకు ముందుండి నడిపిస్తానని తెలిపారు.

## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామికి
## ఏకాదశి పురస్కరించుకొని లక్ష పుష్పార్చన



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** ఏకాదశి పర్వదినాన్నిపురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. సుమారు గంట పాటు,ప్రధాన ఆలయంలోని ప్రధాన ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం చేపట్టారు.ఆలయ అర్చకులు వేదపండితుల,వేద మంత్రోచ్చారణ చేత,సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు.ఆలయంలోని వివిధ ఆర్జిత పూజల్లో కుటుంబ సభ్యులతో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## దాసరి రాజేశం రెండవ జాతీయ
## పురస్కారం అవార్డు అందుకున్నారు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గంలోని ప్రజాప్రషణ ఆర్ సి రిపోర్టర్ దాసరి రాజేశం కు నాలుగవ జాతీయ మహాసభ యూసఫ్ గూడా లోని మహమ్మదు ఫంక్షనాల్లో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి చేతుల మీదుగా రెండవ జాతీయ పురస్కారం అవార్డు అందుకున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తో టి పాత్రికేయులు దాసరి రాజేశంకు అభినందనలు తెలిపా రు

## దాసరి రాజేశం రెండవ జాతీయ
## పురస్కారం అవార్డు అందుకున్నారు



**మంథని( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గంలోని ప్రజాప్రశ్న ఆర్ సి రిపోర్టర్ దాసరి రాజేశం కు నాలుగవ జాతీయ మహాసభ యూసఫ్ గూడా లోని మహమ్మదు ఫంక్షనాల్లో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి చేతుల మీదుగా రెండవ జాతీయ పురస్కారం అవార్డు అందుకున్నారు ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోటి పాత్రికేయులు దాసరి రాజేశంకు అభినందనలు తెలిపారు

## వనదేవతలు మేడారం సమ్మక్క సారక్క గద్దెల
## వద్ద వాడబలిజ క్యాలండర్ ఆవిష్కరణ



**నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్ )** తెలంగాణా రాష్ట్ర మంత్రి వర్యులు మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూర్య సీతక్క మరియు బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా క్యాలండర్ ఆవిష్కరించారు ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఇంద్రావతి ప్రాణహిత గోదావరి మహారాష్ట్రలో గోదావరి పుట్టిన దగ్గర నుండి ఆంధ్రప్రదేశ్ లోని సముద్రం లో కలిసేంతవరకు గోదావరి ఇరువైపులా అత్యధిక జనాభా గలిగి ఉన్నాము మా వృత్తి సాంప్రదాయ మత్స్యకారులము అయినప్పటికీ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇస్తున్నటువంటి రయితిలు చేపల వేట పై హక్కులు బోట్లు వలలు పడవలు సాంప్రదాయమైన వాడబలిజలకు అందటం లేదు కావున మాయందు దయ ఉంచి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాంప్రదాయ మత్స్యకారులమైన వాడబలిజ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఇస్తున్నటువంటి రాయితీలు పథకాలు మరియు ప్రాణహిత ఇంద్రావతి గోదావరి నదిపై నిర్మించిన ప్రాజెక్టుల్లో మరియు కుంటల్లో చెరువులలో వేసే చేప పిల్లలపై చాపల వేట పై సర్వహక్కులు సాంప్రదాయ మత్స్యకారులైన వాడ బలిజలకు కల్పిస్తూ సబ్సిడీలో ఇచ్చేటువంటి పడవలు వలలు బోట్లు మోటార్ సైకిల్ టాటా ఏసీలు రాయతీ రూపంలో అందించాలని మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మంచిర్యాల జిల్లా భూపాలపల్లి జిల్లా ములుగు జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లొ అత్యధికంగా వేలాదిమంది వాడబలిజ సేవా సంఘం పిల్లల ఉన్నతమైన చదువుల కోసం గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి మండలాల్లో వాడ బలిజ గురుకులాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందంచటం జరిగింది మీ సమస్యలపై మరియొక సారి మాట్లాడుకుందమని ఇప్పుడు మేడారం హడావుడి ఉంది కనుక మరొకసారి కలుసుకొని మీ సమస్యలపై మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని మంత్రి సీతక్క చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో వాడబలిజ సంగం రాష్ట్ర అధ్యక్షులు చింతూరు వెంకట ట్రావు రాష్ట్ర వాడబలిజ సంగమ్ ముఖ్య సలహాదారు తోట మల్లికర్జునరావు ములుగు జిల్లా అధ్యక్షులు గార ఆనంద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గగ్గురి రమణయ్య రాష్ట్ర నాయకులు ద్రా దామోదర్ తోట సంతోష్ మహేష్ ప్రశాంత్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## బాల్క సుమన్ పై ధర్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



ధర్పల్లి (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల నాయకుల ఆధ్వర్యంలో టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై పిర్యాదు చేసారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చెప్పు చూపించడం సరికాదు అందుకని మండలంలో అతి తక్కువ కాలంలోనే తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రెండు పథకాలను అమలు చేసి మరో రెండు పథకాలను ప్రకటించడంతో జీర్ణించుకోలేకపోతున్న టీఆర్ఎస్ నాయకులు అధికారం కోల్పోయి మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. చెన్నూరులో బాల్క సుమన్ ను ప్రత్యర్థైన వెంకటస్వామి చిత్తుచిత్తుగా ఓడించాడని ఆ ఓటమిని జీర్ణించుకోలేక మతిభ్రమించి మాట్లాడిన మాటలు సిగ్గుచేటని అన్నారు. నువ్వు ఒక్కనివే దళిత నాయకుడివి కాదు మ కాంగ్రెస్ పార్టీలో కూడా దళితులు, ఎస్సీ, ఎస్టీలు, మహిళా నాయకులు ఉన్నారని ముఖ్యమంత్రి ఒక పిలుపు ఇస్తే చాలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ తిరగకుండా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకుంటారని కాంగ్రెస్ పార్టీ పైన గానీ ముఖ్యమంత్రి పైన గానీ అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని పరోక్షంగా హెచ్చరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్రాజ్, చెలిమేల నరసయ్య, ఏలేటి సంతోష్ రెడ్డి, కొట్టాలపల్లి సర్పంచ్ మురళి, బొక్కల బాలయ్య, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ రాకేష్, బంజారా మండల నాయకులు దేవీలాల్,రమేష్, మత్సనారాయణ, వై గంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీలో జెడ్ పి హెచ్ ఎస్
## ఏటూరునాగారం విద్యార్థుల ప్రతిభ



**ఏటూర్ నాగారం(ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఖమ్మం లో జరిగిన జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించారు. ఈ పోటీలలో జెడ్ పి హెచ్ ఎస్ ఏటూరునాగారం విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. అండర్ -17 బాలికల -50కేజీ విభాగం లో చామర్తి ఐశ్వర్య బంగారం పథకం తో పాటు గ్రాండ్ ఛాంపియన్ గా నిలిచింద.అండర్ -17 బాయ్స్ -45కేజీ విభాగం లో ఎండ్ తౌఫిక్ బంగారం పథకం. అండర్ -14 బాయ్స్ -35 కేజీ విభాగం లో వసంత విశాల్ సిల్వర్ మెడల్ సాధించారు అని కోచ్ ఎండి అబ్బు తెలిపారు. ప్రతిభ కాంబర్చిన విద్యార్థులను జెడ్ పి హెచ్ ఎస్ హెడ్ మాస్టర్ వి సాంబశివరావు, పాఠశాల పిఈటి సి హెచ్ రవి, మరియు కోచ్ ఎండ్ అబ్బు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.విద్యార్థులు చదువు తో పాటు క్రీడాలలోనూ ప్రతిభ కనబర్చాలని కొరారు.

## మేడారం ఆలయ కమిటీ
# అధ్యక్షుడిగా : లచ్చు పటేల్




**మేడారం(ప్రశ్న న్యూస్)** మహా జాతరకు ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా రాష్ట్ర ప్రభుత్వం తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామానికి చెందిన అర్రెమ్ లచ్చు పటేల్ ని నియమించారు.లచ్చు పటేల్ మాట్లాడుతూ నన్ను ఈ మహా జాతరకు నియమించినందుకు గాను భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూస్తానని నా మీద ఉంచిన నమ్మకాన్ని రాష్ట్ర మంత్రి సీతక్కకు దేవదాయ శాఖ మంత్రి శాఖ మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు.నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు వాళ్ళ కు రుణపడి ఉంటానని ఆయన అన్నారు

## మార్చ్ 3న ఉమెన్స్ డాక్టర్స్ క్రికెట్ లీగ్
**- ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్ విడుదల చేసిన బోర్డు డైరెక్టర్ లక్ష్మి దేవినేని**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** డాక్టర్లు అనుక్షణం తమ విధుల్లో తీరిక లేకుండా పని ఒత్తిడిలో ఉంటారని, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అనునిత్యం శ్రమిస్తారని అన్నారు. తానా బోర్డు డైరెక్టర్ లక్ష్మీ దేవినేని. ఉమెన్స్ డే సందర్భంగా వచ్చేనెల 3న ఉమెన్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ జరుపుతున్నట్లు ఐ ఉమెన్జ్ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను మంగళవారం మియాపూర్ లోని యోషిత హౌసింగ్ అండ్ ఇన్ఫ్రా కాన్ఫరెన్స్ హాల్ లో విడుదల చేశారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా విమెన్ డాక్టర్స్ క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన తానా బోర్డు డైరెక్టర్ లక్ష్మి దేవినేని మాట్లాడుతూ ఉమెన్ డాక్టర్ల కోసం క్రికెట్ పోటీలు నిర్వహించడం మంచి కార్యక్రమమని, డాక్టర్స్ ఎప్పుడూ బిజీ బిజీగా ఉంటారని,అప్పుడప్పుడు స్పోర్ట్స్ లో పాల్గొనడం ద్వారా కాస్త రిలాక్స్ అవుతారని ఆమె అన్నారు. మెయిన్ స్పాన్సర్ గా వ్యవరిస్తున్న యోషిత హౌసింగ్ అండ్ ఇన్ఫ్రా ఎండీ కమలాకర్ మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్స్ చాలా మందిని తమ ప్రాణాలకు తెగించి పని చేశారని అన్నారు. అలాంటి డాక్టర్స్ ఇంత మంచి కార్యక్రమం చేస్తుండడం మంచి పరిణామం అని అన్నారు.ఎప్పుడు తమ సపోర్ట్ ఉంటుందని ఈ సందర్భంగా అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ ఉమెన్జ్ టీం సభ్యులు డాక్టర్ కీర్తన, డాక్టర్ వినోద, రాజేష్ మధిర, డాక్టర్ గౌరీ శంకర్, డాక్టర్ వినీత, శివాని, అనిత రెడ్డి, వెంకట్ ఘనది, శివ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత
**- చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కొండాపూర్ లోని మైహోం మంగళ రోడ్ లో వీధి వ్యాపారులు నిర్వహించే కూరగాయల మార్కెట్ లో ప్రకృతిని సంరక్షించుకోవాలనే ఉద్దేశం తో జ్యూట్ బ్యాగ్ లను చిరు వ్యాపారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందనీ ,ప్లాస్టిక్ బ్యాగ్ లను వాడటం తగ్గించి జ్యూట్ బ్యాగ్ లు ,కాటన్ బ్యాగ్ లను వాడాలని సూచించారు,దేశం అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, శేరిలింగంపల్లి కంటేస్టేట్ కార్పొరేటర్ ఎల్లేష్ ,డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, శ్రీధర్,రమేష్, శ్రీశైలం,వర ప్రసాద్, శ్రీను,రవి గౌడ్,రాజు,రవినాయక్,నరసింహ,బాబు, కుమార్ యాదవ్,అరుణ్,రాజేష్ ,సాగర్,శ్రీకాంత్ తదిరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ
## అందజేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ కాలనీకి చెందిన మాలతి అనే మహిళకు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎల్వోసీ మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే గాంధీ గారు పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాశీనాథ్ యాదవ్,సలీం,బాబుమియా పాల్గొన్నారు.

# యాదాద్రి కొండపైన అధికారులతో రివ్యూ

- పాల్గొన్న ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**యాదగిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదాద్రి ఆలయం అభివృద్ధి లో ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులను మరికొద్ది రోజుల్లో కొండపైకి అనుమతించడం కోసం ప్రభుత్వ విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.అలాగే యాదాద్రి కొండపైన కొబ్బరి కాయలు కొట్టడం కోసం స్థలం, డార్మెంటరీ ఆల్ నిర్మాణం కోసం,ప్రజలు నీటి సదుపాయం కల్పించాలని,భక్తుల సౌకర్యార్థం మూత్రశాలల ఏర్పాటు చేయాలని సమిక్ష సమావేశంలో మాట్లాడారు.ఈ నెలలోనే ఆటోలు కొండపైకి అనుమతించాలని నిర్ణయించుకున్నారు.అందుకు గాను కోన్ని ఖండిషన్స్ తో సజావుగా ఆటోలు నడపాలని కృషి చేస్తున్నారు.మొదటి ఘాట్ రోడ్డులో ఆటోలు అనుమంతించాలని,ఆటోలో కేవలం డ్రైవర్ తో పాటు ముగ్గురు మాత్రమే ప్రయాణం చేయాలని నిర్ణయించి,పాత బస్టాండ్ నుండి కొండ పైకి ఒకే రెటు నియమించాలని,ఆటోలు కొండపైకి రావాలి అంటే వారికి లైసైన్సు,ఆటోకి ఇన్సూరెన్స్,ఫిట్ నెస్ ఉండాలని సూచిస్తూ ఇవేవీ లేకుంటే కొండ పైకి ఆటోలకు అనుమతి ఉండదాని ఇలా పలు విషయాలు సమీక్ష సమావేశంలో మాట్లాడరు.

## అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా తలసాని శంకర్ యాదవ్.?

- అహర్నిశలు కష్టపడి మోండ నుంచి బోయిన్ పల్లికి తీసుకువచ్చిన, కీలక పాత్ర తలసాని శంకర్ యాదవ్.
- దేశంలో ఎక్కడాలేని విధంగా ఓనర్షిప్ అధికారం కోసం పోరాటమే చేశాము.
- గతంలో అధికారులు మార్కెట్ని పక్కదోవ పట్టిస్తుంటే సోదరుల
- సహాయంతో (ట్రేడర్లు) పూర్వవైభవాన్ని తీసుకువచ్చాం.
- ఏఎంసీలో నిత్యం ట్రాఫిక్ జాం మార్కెట్ని అష్టద్రిగబంధంలో నుంచి విముక్తి చేసి,నూతన ఆలోచనలతో ముందుకు తీసుకువచ్చాం తలసాని.
- కొత్త సిద్ధాంతాలతో అందరికీ ఆదర్శంగా నిలిచామన్న విషయాన్ని గుర్తు చేశారు.
- అమలు చేసిన రెండు మాసాలకే తీరు మార్చుకుని పోరుకు సిద్ధం అయ్యారు.
- మనస్తాపంతో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు శంకర్ యాదవ్ వెల్లడి.



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ఆవిర్భవించడానికి కారణం,నా భూతో,నా భవిష్యత్ లో ఎవ్వరూ చేయలేని విధంగా వ్యవసాయ శాఖ అధికారులతో పోరాడి,తన సొంత సోదరుడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో కూడా ఓ సందర్భంలో విభేదించి న్యాయం జరిగే వరకు పోరాటం చేసిన వ్యక్తిని అని తలసాని శంకర్ యాదవ్ పేర్కొన్నారు.అంత కష్టపడి మోండ మార్కెట్ నుంచి బోయిన్ పల్లి మార్కెట్ యార్డు గా రూపాంతరం చెందడానికి గల వ్యక్తి.అదిగాక ఆసియా ఖండంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటిసారిగా అప్పటి ప్రభుత్వం మెడలు వంచి ఓనర్ షిప్ సొంతం చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు.అప్పట్లో వ్యాపారం సరిగ్గా జరగకపోవడంతో ట్రేడర్స్లో అసంతృప్తి భావం ఎక్కువ అవడం,ఆ సందర్భంలో కమిషన్ ఏజెంట్లకు ధైర్యాన్ని నూరిపోసి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వెదజల్లే విధంగా చర్యలు తీసుకున్నామని తలసాని శంకర్ యాదవ్ స్పష్టం చేశారు. 2001 డిసెంబర్ 21 బోయిన్ పల్లి మార్కెట్ యార్డు గా మారినా మార్కెట్ పదేళ్ల వడిదొడుగుల మధ్య ఎన్నో రకాల ఇబ్బందులు చవి చూశామన్నారు.అలాగే 2014 జూన్ 02 తారీఖున తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత వ్యవసాయ రంగానికి ఉజ్వల భవిష్యత్తుతో పాటు రైతన్న కళ నెరవేరడమే కాకుండా ట్రేడర్స్లో గూడా వ్యాపారం పదింతలు పెరిగి ఆనందోత్సాహాల వేదికగా మారిందనడానికి చెప్పకనే చెబుతున్నాయి, అలాగే ఏఎంసీ కివచ్చే మార్కెట్ ఫీజు.

### కరోనా లో ఏఎంసీ పాత్ర:

ప్రపంచాన్ని అతల కుతలం చేస్తూ మానవాళి పై మరణ శాసనం రాస్తున్న కరోనా వైరస్. మొట్టమొదటిసారిగా చైనాలో పురుడు పోసుకున్న మాయదారి వైరస్ "కరోనా"మన దేశంలో మొదటి కేసు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ మహేంద్ర హిల్స్ లో రవి అనే వ్యక్తి బెంగుళూరు నుంచి వచ్చి దగ్గు, జ్వరంతో ఇబ్బందులు పడుతూ గాంధీ ఆస్పత్రి చికిత్స అనంతరం వైద్యులు "కరోనా వైరస్ గా తేల్చారు."లాక్ డౌన్ సమయంలో ప్రభుత్వం పిలుపు మేరకు డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ నుంచి కొన్ని వేయ్యిల మందికి ఉచితంగా కూరగాయలు పంపిణీ చేసిన దాఖలాలు ఉన్నాయని శంకర్ యాదవ్ గుర్తు చేశారు.తర్వత మార్కెట్లో 2019 నుంచి అధికారుల నిర్లక్ష్యానికి, కమిటీ అత్యుత్సాహంతో కమిషన్ ఏజెంట్లకు నిత్యం నరకం చూపిస్తుంటే సంబంధించిన శాఖ మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని, తద్వారా అధికారి బదిలీ ఆపై నూతన కార్యదర్శి సహయ సహకారంతో మార్కెట్ని రూపురేఖలు మారుస్తూ, కొత్త కొత్త సిద్ధాంతాలతో ముందుకు పొతు, మంచి ఫలితాలు సిద్దిస్తున్న సమయంలో యార్డు లో కొంతమంది ఒంటెద్దు పోకడలతో వ్యవహరిస్తున్నారని అందుకే మనస్తాపంతో సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తలసాని శంకర్ యాదవ్ తెలిపారు

## డ్రగ్ లైసెన్ లేని మెడికల్ షాప్‌ను సీజ్ చేసిన అధికారులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** డ్రగ్ లైసెన్ లేకుండా రామంతాపూర్ శారద నగర్ లోని శ్రీ సాయి క్లినిక్ పేరుతో శైలజ అక్రమంగా మెడికల్ షాప్ నడుపుతున్న వారిపై డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడి చేసి సీజ్ చేశారు. ఈ దాడిలో దాదాపు కోటి రూపాయల విలువ చేసే 125 రకాల మందులను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. లైసెన్స్ లేని మెడికల్ షాపుల నుండి ప్రజలు ఎప్పుడు మందులు కొనుగోలు చేయకూడదని మార్కెట్లో నకిలీ మందులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# కృష్ణా జలాల వివాదం మలుపు తిరుగుతోందా.?

## - కేసీఆర్ పాలనలో దక్షిణ తెలంగాణకు అన్యాయం జరిగిందా.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రాంతాల వారీగా వివక్ష పేరిట రాజకీయాలు మళ్లీ తెలంగాణలో ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రాజెక్టుల్ని కేంద్రానికి అప్పగించే అంశంపై ప్రారంభమైన వివాదం తిరిగి తిరిగి ప్రాంతాల వారీగా ప్రాజెక్టులపై చేసిన నిర్లక్ష్యం గురించి చర్చకు దారి తీస్తున్నట్లుగాకనిపిస్తోంది. దక్షిణ తెలంగాణలో ప్రాజెక్టుల్ని పట్టించుకోకుండా అవసంర లేకుండా ఉత్తర తెలంగాణ ప్రాజెక్టుల్ని నిర్మించారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అసలు ఉత్తర తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్ అవసరం ఏమిటని ప్రశ్నిస్తోంది. భారీ ఖర్చుతో అవసరం లేకపోయినా ప్రాజెక్టు కట్టాలని అసలైన ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేశారని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు.

### - ప్రాజెక్టుల్ని కేంద్రానికి అప్పగించారని బీఆర్ఎస్ రాజకీయ పోరాటం

కృష్ణ నదీ జలాల వివాదం, యాజమాన్య నిర్వహణ అంశంంలో కాంగ్రెస్ ను ప్రజల ముందు దోషిగా నిలబెట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించుకున్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీపై గట్టిగా కౌంటర్ అటాక్ చేయాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు కృష్ణా నదీ పరివాహక ప్రాంతమైన దక్షిణ తెలంగాణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో బీఆరెవెస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ భవన్‌లో సమావేశం నిర్వహించారు. కృష్ణా జలాలు, కేఆర్ఎంబీపై వాస్తవాలు ప్రజలకు వివరించడమే లక్ష్యంగా కేసీఆర్ ఈ సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత మాజీ సీఎం కేసీఆర్ తొలిసారిగా తెలంగాణ భవన్‌కు వచ్చారు.

### - నల్లగొండలో భారీ సభకు బీఆర్ఎస్ ప్లాన్

కృష్ణా జలాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధనే లక్ష్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది అసెంబ్లీ సమావేశాల తరువాత రెండు లక్షల మంది ప్రజలతో ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నది. ప్రాజెక్టులు కేంద్రం చేతిలోకి వెళ్తే తాగడానికి కూడా నీరు ఉండని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అయితే అసలు బీఆర్ఎస్ విభజనచట్టం కింద ఎప్పుడో ప్రాజెక్టుల్ని కేంద్రానికి అప్పగించిందని కాంగ్రెస్ పత్రాలు చూపించింది. నీటి పంపకాల్లో వాటాలకు అనుమతించి సంతకాలు కూడా చేశారని చెబుతున్నారు. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల రోజున ఏపీ సర్కార్ సాగర్ ప్రాజెక్టును ఆక్రమించుకున్న విధానంతో.. కేంద్రం మరోసారి అలాంటి వివాదాలు రాకండా నిర్వహణను తన చేతుల్లోకి తీసుకోవాలని నిర్ణయించడంతో మరో చాయిస్ లేకుండా పోయింది. విభజన చట్టం ప్రకారం వివాదాలు వస్తే కేంద్రం నిర్వహణను తీసుకునే అవకాశం ఉంది.

### - దక్షిణ తెలంగాణకు అన్యాయం చేసింది

### బీఆర్ఎస్సేనని కాంగ్రెస్ ఎదురుదాడి వ్యూహం

పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ చేయాల్సిన తప్పులన్నీ చేసి తమపై నిందలు వేస్తుందని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆగ్రహంగా ఉంది. పదవి చేపట్టినప్పటి నుండి సంయమనంతో వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి ఈ విషయంలో బీఆర్ఎస్ విమర్శల్ని మాత్రం తేలికగా తీసుకోలేకపోయారు. ఘాటుభాషతో విరుచుకుపడ్డారు. ఇదో కొత్త వివాదానికి దారి తీసింది. అదే సమయంలో కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు కేసీఆర్ చేసిన అన్యాయం అంటూ విస్తృతంగా చేస్తున్నారు. నిజానికి పదేళ్ల కాలంలో దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై కేసీఆర్ పెద్దగా దృష్టి పెట్టలేదన్న ఆరోపణలు ఉన్నాయి. పూర్తిగా కాళేశ్వరం కోసమే ఖర్చు పెట్టారని కానీ దక్షిణ తెలంగాణ ప్రాజెక్టుల్ని పట్టించుకోవడం లేదంటున్నారు. గతంలోనూ ఇలాంటి చర్చ జరిగింది. మహబూబ్ నగర్ జిల్లాలో నిర్మించాల్సిన ఎస్ఎల్బీసీ, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు ఎప్పుడో పూర్తి కావాల్సి ఉంది. కానీ ఇంకా ప్రారంభం కాలేదు. దక్షిణ తెలంగాణ కరువు తీర్చేస్తుందని ఆశపడ్డ పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ఎక్కడ ఉంది అక్కడే ఉంది. ఎన్నికలకు ముందు కేసీఆర్ ఓ మోటార్ ఆన్ చేశారు. కానీ ప్రాజెక్టు ఇంకా నలభై శాతం కూడా పూర్తి కాలేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే పది లక్షల ఎకరాలకు నీరు అందేదని చెబుతున్నారు. శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగ మార్గం పని రాష్ట్ర పునర్విభజన నాటికి 30 కి.మీ. పూర్తయింది. పది కి.మీ. పెండింగ్‌లో ఉండగా గత పదేళ్లలో ఒక కి.మీ. మాత్రమే పూర్తి చేశారు. ఇది పూర్తయితే మూడున్నర లక్షల ఎకరాలకు గ్రావిటీ ద్వారా నీళ్లందుతాయి. కేసీఆర్ ఉద్దేశపూర్వకంగా పనులు చేయలేదని ప్రజల ముందుకు తీసుకెళ్తోంది. పాలమూరు– రంగారెడ్డికి రూ.30 వేల కోట్లు ఖర్చుచేసినా ఎకరాకు కూడా నీరివ్వలేదని కాంగ్రెస్ గుర్తు చేస్తోంది.అదే సమయంలో దక్షిణ తెలంగాణ జిల్లాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపిస్తున్నారు. డిండి, పాలమూరు ఎత్తిపోతల పథకాలకు ఒకే దగ్గరి నుంచి నీటిని తరలించే విధంగా ప్రాజెక్టులను పూర్తిచేస్తే నల్లగొండ, పాలమూరు జిల్లాల మధ్య పోరాటాలు జరుగుతాయన్న ఆందోళన ఉందంటున్నారు. బీఆర్ఎస్ తరపున దక్షిణ తెలంగాణ నేతల చేతగాని తనం వల్లే దక్షిణ తెలంగాణకు, పాత మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

### - కాళేశ్వరంపైనే ప్రత్యేక దృష్టి పెట్టిన బీఆర్ఎస్ సర్కార్

కారణం ఏదైనా ఉత్తర తెలంగాణకు వర ప్రదాయనిగా చెబుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపైనే తెలంగాణ ప్రభుత్వం పదేళ్ల పాటు దృష్టి పెట్టింది. దాదాపుగా రూ. లక్ష కోట్లు ఆ ఒక్క ప్రాజెక్టుపైనే పెట్టారు. కానీ ఆ ప్రాజెక్టు వల్ల ఎంత ఉపయోగం అన్నదానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులకు సరైన విధంగా నిధులు కేటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి విమర్శించడానికి ఎక్కువ అవకాశం లభిస్తోంది. వచ్చే బడ్జెట్ సమావేశాల్లో కృష్ణా జలాలు, ప్రాజెక్టులు, తెలంగాణకు జరిగిన అన్యాయంపై తీవ్ర స్థాయిలో చర్చ జరగనుంది. ఆ చర్చ జావుగా సాగితే ప్రజలే ఈ విషయంలో ఓ నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

## లక్ష కోట్ల సొమ్ము స్వాహా..

# మాజీ డిజిపి మహేందర్ రెడ్డిపై సంచలన ఆరోపణలు

- నేరస్థులకు చేయూత ఇచ్చిన మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి
- అక్రమంగా సంపాందించిన టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి
- తీవ్ర ఆరోపణలు గుప్పించిన హైకోర్ట్ న్యాయవాది రాపోలు భాస్కర్



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ )** తెలంగాణలో సుదీర్ఘ కాలంగా పోలీస్ బాస్ గా పనిచేసిన మహేందర్ రెడ్డిపై హైకోర్ట్ న్యాయవాది తీవ్ర ఆరోపణలు చేశారు. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి ఐపీఎస్ అధికారిగా వివిధ హోదాల్లో విధులు నిర్వహించిన సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్ష కోట్ల రూపాయల ఆస్తులను అక్రమంగా కూడపెట్టుకున్నారని ప్రముఖ హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ మహానగరం, నగర శివార్లు, శివారు జిల్లాల్లోని అత్యంత ఖరీదైన భూములను తన పేరు మీద, కుటుంబ సభ్యులు, బినామీల పేర్ల మీద అక్రమంగా సంపాదించాడన్నారు. ఆర్టీఐ ద్వారా వివరాలు సేకరించి సాక్షాలతో సహా వెల్లడిస్తున్నామన్నారు.మాజీ డిజిపి మహేందర్ రెడ్డి పై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి, ఏసీబీ డిజిపిలకు ఫిర్యాదు చేశామని చెప్పారు.మంగళవారం సైదాబాద్ డివిజన్ కళ్యాణ్ నగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. సినీ నటి దివంగత సౌందర్యకు చెందిన వట్టి నాగులపల్లిలోని స్థలాన్ని ఆమె సోదరుడిని బెదిరించి తన పేరుపైకి బదలాయించుకున్నాడన్నారు.గ్యాంగ్ స్టర్ నయిమ్, మరి కొంత మంది రౌడిసీటర్లను ముందుంచి భూములు కాజేసాదన్నారు. ఇదంతా క్విడ్ ప్రో కో విధాన0లో సాగిందన్నారు. మరికొన్ని సందర్భాల్లో తన కిందిస్థాయి అధికారులను ఉపయోగించుకొని భూములు ఆర్జించాడన్నారు.ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి కూడా ఆయన పలు భూ వ్యవహారాలు చేశారన్నారు. ఆయన శైలి నచ్చక అప్పటి సీఎం రోశయ్య దూరం పెట్టారన్నారు.తెలంగాణ ప్రభుత్వం మహేందర్ రెడ్డి భూముల వ్యవహారంలో సమగ్ర విచారణ చేయించాలని హైకోర్ట్ అడ్వకేట్ రాపోలు భాస్కర్ కోరారు.

## చందానగర్ గాంధీ విగ్రహం వద్ద బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం

- పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం చందానగర్ లో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మీద చేసిన వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,సీనియర్ నాయకులు జరిపేటి జైపాల్, మహిపాల్ యాదవ్,రఘునాథ్ రెడ్డి,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని బాల్క సుమన్ మీద చర్యలు తీసుకోవాలని చందానగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# బాబోయ్ ఫుట్ పాత్ భోజనమా..

# తింటే అంతే సంగతులు

- ప్రజారోగ్యాన్ని గంగలో ముంచుతున్న హొటళ్లు, ఫుట్ పాత్ వ్యాపారులు
- అంతా నాసిరకం కారం, ఉప్పు, పసుపు, నూనెతో వంటకాలు
- టిఫిన్ బండ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, పానీ పూరీ బండ్లపై నిర్లక్ష్యం
- లంచాలతో వదిలేస్తున్న జీహెచ్ఎంసీ ఫుడ్ ఇన్స్పెక్టర్లు
- ఉప్పు ఎక్కువ, బాగా నల్లగా మరిగిన నూనెతో తాజా వంటకాలు





**(ఆర్ కె- ప్రశ్న న్యూస్ బ్యూరో)**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ అంటే దాదాపుగా కోటి మందికిపైనే ఉంటారు. సరిగ్గా చెప్పాలంటే కోటి 30 లక్షల జనాభా వరకు ఉంటారని అంచనా. అలాంటి బల్దియా పరిధిలోని హొటళ్లు, ఫుట్ పాత్ వ్యాపారులు, మెస్, హాస్టళ్లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్ లో అంతటా నాసిరకం ఆహారమే. ఫలితంగా ప్రజలు వివిధ రోగాలతో అనారోగ్యం బారినపడుతున్నారు. ఇంత జరుగుతున్నా జీహెచ్ఎంసీ అధికారులు, ఆహార కల్తీ నియంత్రణ అధికార విభాగం, విజిలెన్స్, ఎన్స్ ఫోర్స్ మెంట్ విభాగం, పౌర సరఫరాల అధికారులు, రెవెన్యూ , ఫుడ్ ఇన్స్పెక్టర్లు లాంటి అధికారులు లంచాల మత్తులో గాఢ నిద్రలో ఎంజాయ్ చేస్తున్నారు. ఫలితంగా ప్రజలు పెట్టిన ఖర్చుకు నాణ్యత గల భోజనం ఎక్కడ అందట్లేదు. పైగా నాసిరకం ఆహార పదార్థాలతో రోగాల బారిన పడి నానాయాతన అనుభవిస్తున్నారు.

**కల్తీ ఆహార జాబితా ఇదే :**

1. నాసిరకం కారం
2. పసుపు, టెస్టింగ్ సాల్ట్
3. పప్పులు, రైస్
4. వంట నూనె
5. మసాలా సామగ్రి
6. కూరగాయలు
7. చికెన్, మటన్ లాంటి మాంసాల్లోనూ కల్తీ
8. టీ, కాఫీ, చక్కెర, పాలు, టిఫిన్లు
9. పానీపూరీ సెంటర్లు
10. హొటళ్లు, మెస్, రెస్టారెంట్లలోని బిర్యానీలు, 11. కర్రీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు.

## నాసిరకం ఆహారంతో నష్టాలివే..

తినే ఆహారం కల్తీ అయితే మానవ జీవితం వ్యర్థం. అధిక ధనార్జనే ధ్యేయంగా దాదాపుగా 95 శాతం వ్యాపారులు, హొటళ్లు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, మెస్ లు, ప్రైవేట్ వర్కింగ్ హాస్టళ్లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లు లాంటి వాటిల్లో అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఫలితంగా ఇష్టారాజ్యంగా నకిలీ వంట సామాగ్రితో ప్రజలను బెంబెలెత్తిస్తున్నారు. దీంతో బయట వెళ్లే ప్రజలు తినక తప్పడం లేదు తిన్న తర్వాత ఆస్పత్రులపాలవుతున్నారు. జేబులకు చిల్లులు పడుతున్నాయి. మరోవైపు కుటుంబాలు సైతం ఆర్థికంగా కుదేలవుతున్నాయి. వైద్య చికిత్సల ఖర్చుల మోత ఓవైపు, అనారోగ్యం మరోవైపు వినియోగదారులను ఏడిపిస్తున్న ప్రభుత్వంలో, అధికారులలో ఏమాత్రం చలనం లేదు. పైగా ఇలాంటి వారిని ప్రోత్సహించడం పనికిమాలిన కొంతమంది యూట్యూబ్ వాళ్లు పనిగా పెట్టుకున్నారు. యూట్యూబర్లకు సమాజం పట్ల ఏమాత్రం బాధ్యత లేకపోగా కేవలం డబ్బులు ఆశతో ఫుట్ పాత్ వ్యాపారులను ప్రోత్సహించడంతో హొటళ్ల కంటే అధిక ధరలకు ఫుట్ పాత్ వ్యాపారులు అమ్మడం విడ్డూరంగా మారింది. ఇలాంటి కొంతమంది యూట్యూబ్ లతో సమాజానికి తీవ్ర నష్టం కలుగుతుందని వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## మారకుంటే వ్యాపారులు దివాళా ...

పరిస్థితి ఇలాగే ఉంటే రానున్న కొద్ది కాలంలోనే బయట ఆహారం ప్రజలెవరూ తినని దుస్థితి వస్తుంది. ఫలితంగా వేలాది హొటళ్లు, వీధి వ్యాపారులు, స్వయం ఉపాధి వారు అంతా రోడ్డు మీద పడతారు. బతుకులు బస్టాండ్ అవుతాయి.

అంత దాకా రాక ముందే ముందుగానే మేల్కోని ప్రజల ఆరోగ్యాన్ని తమ ఆరోగ్యంగా భావించి వ్యాపారులంతా నాణ్యతతో కూడిన ఆహారాన్నే వినియోగదారులకు వడ్డించాలి. అందుకు అయిన ఖర్చుతో పాటు కొద్దిపాటి లాభం తీసుకోవాలి తప్ప ఇష్టారాజ్యంగా దోపిడీ చేయకూడదని ఇప్పటికే హొటల్ ఆహారం అంటే ప్రజలు తీవ్రంగా పెదవి విరుస్తున్నారు.

## అధికారుల తీరు మారాలి..

ఇప్పటికైనా అధికారులలో చలనం కొంతైనా రావాలని, ప్రజా ఆరోగ్యంపై శ్రద్ధ చూపించి ప్రజల సొమ్ముతో లక్షల జీతాలు తీసుకుంటూ ఏసీ కార్లు, ఏసీ గదిలో ఉంటున్న అధికారులు ప్రజా ఆరోగ్యం కోసం విధులు సక్రమంగా నిర్వహించాలని వినియోగదారులు ఖరాకండీగా కోరుతున్నారు.

# జిల్లాలో నులిపురుగుల నిర్మూలన

# కార్యక్రమాన్ని విజయవంతం చేయండి





**తిరుపతి** జిల్లాలో ఫిబ్రవరి 9న చేపట్టే జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వైద్య ఆరోగ్యశాఖ తదితర సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఫిబ్రవరి 9న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రచార పోస్టర్లను తిరుపతి మునిసిపల్ కమిషనర్ అదితి సింగ్, తదితర అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ అవగాహన పోస్టర్లను అన్ని గ్రామ సచివాలయం, విద్యా సంస్థలలో, వైద్య శాలల్లో ప్రదర్శించి బాలల లో అవగాహన కల్పించాలని కోరారు. చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం, శౌచాలయానికి వెళ్లి వచ్చాక చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా, పరిశుభ్రతను పాటించడం ద్వారా నులిపురుగుల బారిన పడకుండా నివారించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా పిల్లలు, కిషోర బాలల కడుపులో నులి పురుగులు నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను 7వ తేదీ నాటికి సంబంధిత విద్యా సంస్థలకు అందేలా సరఫరా చేయాలన్నారు.

సంబంధిత ఎంపిడిఓ, మునిసిపల్ కమిషనర్లు ఎన్డిడి యాప్ నందు ఎంత మందులు కావాలి అని నమోదు చేయాలనీ సూచించారు. డిఎంహెచ్ఓ పర్యవేక్షణ అధికారులకు విధులు కేటాయిస్తూ యాక్షన్ ప్లాన్ తయారు చేయాలనీ ఆదేశించారు. జిల్లాలో ఈ మందులు సుమారు 5.40 లక్షల వరకు అందుబాటులో బఫర్ తో కలిపి ఉన్నాయని తెలిపారు. ఈ మాత్రలను అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు తదితర విద్యా సంస్థలకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించ వచ్చునని పేర్కొన్నారు. 1-2 సం పిల్లలకు సగం మాత్ర, 2-19 సం పిల్లలకు 400ఎజి ఒక మాత్ర చప్పరిస్తూ మింగించాలని తెలిపారు. నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని అలాంటి వారందరికీ ఆల్బెండజోల్ చప్పరించే మాత్రలను తప్పనిసరిగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమం పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున డీ వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా ఫిబ్రవరి 16న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశానికి హాజరు కాని అధికారులకు నోటీస్ లు జారీ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ శ్రీహరి, అడిషనల్ డిఎంహెచ్ఓ అరుణ సులోచన, డిపిఎంఓ శ్రీనివాస రావు, జిల్లా సర్వైవలెన్స్ అధికారిని తెజేశ్వరి, రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమం ప్రాజెక్ట్ అధికారిని డాక్టర్ పద్మావతి, రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవిప్రభు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని జయలక్ష్మి, డిఈఓ వి.శేఖర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### టీటీడీ ఆలయాల అర్చకులకు

# పునశ్చరణ తరగతులు ప్రారంభం





**తిరుపతి** టీటీడీ ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు శ్రీ వేంకటేశ్వర ఉద్యోగుల శిక్షణ సంస్థ(శ్వేత) ఆధ్వర్యంలో మూడు రోజుల పునశ్చరణ తరగతులు మంగళవారం తిరుపతిలోని ఎస్వీ వేద విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్వీ వేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆగమాలు సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించినవని, అలాంటి ఆగమాల్లో పేర్కొన్న విధంగా ఆలయాల్లో సంప్రదాయబద్ధంగా అర్చకత్వం చేయాలని కోరారు. ఇలాంటి పునశ్చరణ తరగతులు అర్చక వ్యవస్థ పటిష్టానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. శ్వేత సంచాలకులు భూమన్ మాట్లాడుతూ ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకులు పాండిత్యాన్ని సంపాదించవచ్చన్నారు. వైఖానస ఆగమంలోని నిగూఢమైన విషయాలను తెలుసుకుని భక్తులు సంతృప్తి చెందేలా అర్చకత్వం చేయాలని కోరారు. ఈ తరగతుల్లో ఆరోగ్య సూత్రాలపై కూడా శిక్షణ ఇస్తామన్నారు. పాంచరాత్ర, శైవాగమ అర్చకులకు కూడా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.

### ప్లాస్టిక్ నిబంధనలు పాటించని

# షాప్‌లను మూయించండి

**- కమిషనర్ అదితి సింగ్**



**తిరుపతి** తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం పాటించని షాపులను మూయించండని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ ఐఏఎస్ హెచ్చరికలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం ఉదయం ఐదు గంటల నుండి మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను, కొన్ని ఏరియాల్లో పరిశుధ్యం, కొన్ని దుఖాణాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. తిరుపతి నగరంలోని 42, 44 మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను కమిషనర్ పరిశీలించడం జరిగింది. ఫిష్ మార్కెట్ నుండి లీలామహాల్ సర్కిల్, అక్కడి నుండి కపిలతీర్థం వరకు, అక్కడి నుండి అలిపిరి వరకు పరిశిరాలను పరిశీలించారు. స్కావెంజర్స్ కాలనీ వద్ద వున్న జంతు కళేబారాసాలను పరిశీలిస్తూ అక్కడి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. కపిలతీర్థం రోడ్డులో అలిపిరి పోలిస్టేషన్ ప్రక్కన వున్న కూల్ డ్రింక్ షాప్ లో నిబంధనలకు విరుద్దంగా విక్రయిస్తున్న ప్లాస్టిక్ వాడకంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆ షాపును సీజ్ చేయమని ఆదేశాలు జారీ చేసారు. అదేవిధంగా కొన్ని షాపుల ముందు గ్లాసులు, చెత్త వ్యర్థలు వుండడంతో వారి చేతనే వాటిని శుభ్రపరచడం జరిగింది. కొన్ని దుఖాణాలను పరిశీలిస్తూ సింగిల్ యూజ్ నిషేదిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మినా, ఉపయోగించిన జరిమానాలతో బాటు తగు చట్టబద్ద చర్యలు తీసుకుంటామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫిసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచెయ్య పాల్గొన్నారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ పూజా కైంకర్యాలు నిష్టతో ఎలా చేయాలనే విషయాలను తెలియజేశారు. కట్టు, బొట్టు సంప్రదాయాలను పాటించి అర్చకులు సమాజంలో ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఇలాంటి పునశ్చరణ తరగతుల ద్వారా అర్చకుల నైపుణ్యం మరింత పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారు శ్రీ పి.సీతారామాచార్యులు, టీటీడీ ఆలయాల వైఖానస అర్చకులు పాల్గొన్నారు.

## ఇక నుంచి హిందువుల కోసం

# ముస్లింలు ఒక్క మసీదును కూడా వదులుకోరు

**- ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ**



**హైదరాబాద్ :** ఇక నుంచి ముస్లింలు ఒక్క మసీదును కూడా హిందువుల కోసం వదులుకోరు అని ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. వారణాసిలోని జ్ఞానవాపి మసీదు కేసును దృష్టిలో పెట్టుకుని అసద్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ రాష్ట్రపతి భవన్‌ను రేపటి నుంచి తొవ్వడం ప్రారంభిస్తే, దాని కింద ఏదో ఒకటి దొరుకుతుందని, జ్ఞానవాపిలో వందల ఏండ్ల నుంచి నమాజ్ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. బాబ్రీ మసీదు కేసుతో పోలిస్తే జ్ఞానవాపి వివాదం భిన్నమైందన్నారు. అయోధ్యలో రామమందిరం ఉన్న వద్ద గతంలో ముస్లింలు ప్రార్ధనలు చేయలేదన్నారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జ్ఞానవాపి కేసులో న్యాయ పోరాటం చేస్తామని, ఈ కేసు ఎన్నటికీ ముగిసిపోదన్నారు. తమ వద్ద ఉన్న డాక్యుమెంట్లు, టైటిళ్లను కోర్టుకు అందజేస్తామన్నారు. ప్రధాని మోదీపై భారతీయ ముస్లింలు విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. ఒకే ఒక్క ఐడియాలజీ కోసం ప్రధాని మోదీ తన రాజ్యాంగ విధుల్ని వినియోగిస్తున్నారని ఆరోపించారు.

## ఇద్దరూ ఆకతాయిలను అరెస్టు చేసిన పోలీసులు.

**నంద్యాల** జిల్లా కేంద్రం పరిధిలోని సాదిక్ నగర్ కు చెందిన యస్.సాదిక్ హుస్సేన్,ఎస్.సాజిద్ ఇద్దరు ఫిబ్రవరి 2వ తేదీ శుక్రవారం సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో గాంధీ చౌక్ సెంటర్ లో బర్త్ డే పార్టీ పేరున కేక్ కట్ చేస్తూ, గట్టిగా కేకలు వేస్తూ, అల్లరి చేస్తూ, వచ్చిపోయే వాహనాలకు, ప్రజల శాంతికి భంగం కలిగిస్తూ, ఆడవారితో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉన్నందున వారిని నంద్యాల వన్ టౌన్ పోలీస్ అదుపులోకి తీసుకొని నంద్యాల రెండవ తరగతి మేజిస్ట్రేట్ రాంభూపాల్ రెడ్డి ముందు హాజరపరచగా రెండు రోజుల కారాగార శిక్ష విధించడం కూడా జరిగినది.కావున నంద్యాల టౌన్ లోని గాంధీ చౌక్, శ్రీనివాస్ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్, ఆర్టిసి బస్ స్టాండ్ ప్రాంతాల యందు పెర్మిషన్ లేకుండా వ్యక్తిగత కార్యక్రమాల కోసం జంక్షన్ ప్రజలను గాని, వచ్చి పోయే వాహనాలను గాని అడ్డగించి ప్రజాశాంతికి భంగం కలగజేసినట్లయితే పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నంద్యాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ బి.వెంకట చలపతి తెలియజేసారు.

# శరవేగంగా తండేల్ చిత్రీకరణ



చందూ మొండేటి దర్శకత్వంలో అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా 'తండేల్' సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. అతను, నాగ చైతన్య ఇంతకు ముందు రెండు సినిమాలు కలిపి చేశారు, ఇప్పుడు ఇది మూడో సినిమా. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో భారీ బడ్జెట్ తో నిర్మాత బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఈ చిత్ర యూనిట్ కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్టుగా ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. ఈ షెడ్యూల్‌లో నాగ చైతన్య, సాయి పల్లవి, ఇతర తారాగణంపై సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలని చిత్రీకకరించారు. అలాగే ఈ సినిమా వర్కింగ్ స్టిల్స్ ని కూడా చిత్ర నిర్వాహకులు విడుదల చేశారు. దర్శకుడు చందూ మొండేటి ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ 'తండేల్' కథని తయారు చేసారు. అందుకనే ఈ చిత్రాన్ని చాలా రియలిస్టిక్ గా తీస్తున్నట్టుగా చెపుతున్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించడం కోసం సుందరమైన, సహజసిద్ధమైన లోకేషన్స్ లో చిత్రాన్ని షూట్ చేస్తున్నారు అని చెప్పారు. ఇప్పటికే విడుదలైన 'తండేల్' ప్రమోషనల్ కంటెంట్ వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఎసెన్స్ అఫ్ 'తండేల్' గ్లింప్స్ ఈ సినిమా ఎలా వుండబోతోంది అనే విషయాన్ని చూచాయిగా చెప్పడమే కాకుండా, ఈ సినిమాపై అంచనాలని భారీగా పెంచింది. ఈ చిత్రంలో రాజు అనే జాలరి పాత్రలో నాగ చైతన్య నటిస్తుండగా,

# రజనీకాంత్ లాల్‌సలామ్ ట్రైలర్ విడుదల




సూపర్‌స్టార్ రజినీకాంత్ నటించిన లాల్ సలామ్ చిత్రానికి చెందిన తమిళ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. విష్ణు విశాల్, విక్రాంత్ ఈ ఫిల్మ్‌లో హీరో పాత్రలను పోషిస్తున్నారు. తలైవా రజినీకాంత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. రజినీ కూతురు ఐశ్వర్య రజినీకాంత్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేశారు. ఫిబ్రవరి 9వ తేదీన ఈ సినిమా థియేటర్లలో రిలీజ్ అవుతోంది. స్పోర్ట్స్ కథాంశంతో తీసిన ఈ చిత్రాన్ని వాస్తవానికి పొంగల్ పండుగకు రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల విడుదల వాయిదావేశారు. మతం, రాజకీయం, క్రికెట్ డ్రామాతో ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ ఫిల్మ్‌లో విక్రాంత్, విష్ణు విశాల్ క్రికెటర్లు. ట్రైలర్‌లో ఓ దశలో లెజెండరీ క్రికెటర్ కపిల్‌దేవ్ కూడా కనిపిస్తారు. లైకా ప్రొడక్సన్ ఈ చిత్రాన్ని నిర్మించింది. సుభాస్కరన్ దీన్ని ప్రజెంట్ చేశారు. మొయిద్దీన్ భాయ్ పాత్రలో రజినీకాంత్ నటిస్తున్నారు. క్రికెట్, ఫ్రెండ్‌షిప్ ప్రధాన కథాంశంగా సాగనున్నది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహ్మాన్ ఈ ఫిల్మ్‌కు మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం తమిళ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. అయితే ఈ సినిమాను తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ రిలీజ్ చేయనున్నారు. ముంబై, చెన్నై, పుదుచ్చరిల్లో ఎక్కువ భాగాన్ని షూట్ చేశారు. నా కూతురు ఐశ్వర్య ప్రతిభ ఏంటో నాకు తెలుసు. అందుకే ఇలాంటి కథను ఎంపిక చేసుకున్నందుకు నేను ఆశ్చర్యపోలేదని రజినీకాంత్ అన్నారు. వాస్తవ సంఘటనల నుంచి ప్రేరణ పొందిన ఈ కథను వినేందుకు గంట సమయం కావాలని ఐశ్వర్య నన్ను అడగడంతో కాదనలేకపోయా. ఈ సినిమా జాతీయ అవార్డులను అందుకుంటుందంటూ కథ చెప్పడం మొదలు పెట్టింది. వెంటనే నేను వినకూడదని నిర్ణయించుకున్నా. ఎందుకంటే అవార్డుల కోసమే సినిమాలు చేయకూడదు. అలాగని నేను వాటికి వ్యతిరేకిని కాదు. ఆర్థికంగా కూడా మంచి ప్రతిఫలం ఉండాలనుకున్నాను' అని అన్నారు.

## నాకు నచ్చిన గెటప్‌లో
# కనిపిస్తా
### - ఈగల్ చిత్రంపై హీరో రవితేజ

'ఈగల్' సినిమా అద్భుతంగా వచ్చింది. ప్రేక్షకుల స్పందన కోసం ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాలో నాకు విపరీతంగా నచ్చిన గెట్‌పలో కనిపిస్తాను' అని రవితేజ అన్నారు. ఆయన కథానాయకుడిగా నటించిన యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. అనుపమా పరమేశ్వరన్, కావ్యా థాపర్ హీరోయిన్లు. టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. ఫిబ్రవరి 9న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. రవితేజ మాట్లాడుతూ 'ఈగల్'లో నా పాత్ర కోసం మేకోవర్ అవ్వడానికి మూడు నెలలు పట్టింది. నాకు చాలా బాగా నచ్చింది. అనుపమ పాత్రే 'ఈగల్' సినిమాను నడిపిస్తుంది. కావ్య లవ్లీ క్యారెక్టర్ చేశారు. మా దర్శకుడు కార్తీక్‌కు చాలా స్పష్టత ఉంది. సినిమాను ఎక్స్‌ట్రార్డినరీగా తీశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నాకు హోమ్ ప్రొడక్షన్ లాంటిది. ఈ బేనర్‌లో ఎన్ని సినిమాలు చేయడానికైనా సిద్ధమే. నవదీ?పకు ఈ సినిమాతో నటుడిగా మంచి పేరు వస్తుంది' అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ 'ఈగల్' స్టైలిష్ మాస్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్. ÷-లక్లైమాక్స్ అద్భుతంగా ఉంటుంది. నాకు అవకాశం ఇచ్చిన రవితేజకు ధన్యవాదాలు. ఇందులో నటీనటుల కాంబినేషన్ కూడా కొత్తగా ప్రయత్నించాం' అన్నారు. విశ్వప్రసాద్ మాట్లాడుతూ 'కార్తిక్‌తో మరో సినిమా చేస్తున్నాం. మంచి సందేశం ఉన్న చిత్రమిది' అన్నారు. అనుపమా పరమేశ్వరన్ మాట్లాడుతూ 'పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నాకు ఇది రెండో చిత్రం. 'ఈగల్'లో నాకు అద్భుతమైన పాత్ర ఇచ్చారు. తప్పకుండా ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. రవితేజతో మరిన్ని సినిమాల్లో నటించాలనుంది' అని చెప్పారు. సరికొత్త ప్రేమకథా చిత్రంలో భాగమైనందుకు ఆనందంగా ఉందని కావ్యాథాపర్ తెలిపారు.




# జోరు తగ్గని హనుమాన్ కలెక్షన్లు

సంక్రాంతి బరిలో వచ్చిన 'హనుమాన్' సినిమా కలెక్షన్లలో ఇంకా జోరు తగ్గించలేదు. పాన్ ఇండియా స్థాయిలో




విడుదలైన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. విడుదలై రెండు వారాలు గడుస్తోన్న సినిమాకు ఏ మాత్రం క్రేజ్ తగ్గలేదు. ఎలాంటి అంచనాలు లేకుండా చిన్న సినిమాగా విడుదలై 25 రోజుల్లో రూ.300 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇప్పటికీ సినిమా కలెక్షన్ల జోరు తగ్గలేదు. ఈ విషయాన్ని దర్శకుడు ప్రశాంత్ వర్మ సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 'హనుమాన్' చిత్రాన్ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు థ్యాంక్స్ అనే మాటా చాలా చిన్నది అవుతుంది. అన్ని ప్రాంతాల్లోనూ కుటుంబ సమేతంగా ప్రేక్షకులు మళ్లీ మళ్లీ చూస్తున్నారు. సినిమాను మనసులో పెట్టుకున్నారు. ఇంత విజయాన్ని మాకు అందించిన గ్లోబల్ వైడ్ ప్రేక్షకులు అందరికీ మా టీమ్ రుణపడి ఉంటుంది' అని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. 'హనుమాన్' చిత్రాన్ని వీక్షించిన సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపించిన సంగతి తెలిసిందే! తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని కె.నిరంజన్ రెడ్డి నిర్మాత.

# టీచర్ పాత్రలో జ్యోతిక



జ్యోతిక ప్రధాన పాత్రలో ఎస్వై.గౌతమ్ రాజ్ దర్శకత్వంలో డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ఆర్.ప్రకాశ్, ఎస్ఆర్.ప్రభు నిర్మించిన తమిళ చిత్రం 'రాక్షసి'. ఐదేళ్ల క్రితం తమిళనాట విడుదలైన ఈ చిత్రం చక్కటి ఆదరణ పొందింది.

తాజాగా ఈ చిత్రం తెలుగులో 'అమ్మ ఒడి' టైటిల్‌తో విడుదల అవుతున్నది. వడ్డి రామానుజం, వ్లలెం శేషారెడ్డి నిర్మాతలు. సోమవారం ట్రైలర్ విడుదలైంది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే టీచర్‌గా జ్యోతిక నటించారు. విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించేవారికి ఆమె ఒక రాక్షసి అంటూ జ్యోతిక పాత్రను పరిచయం చేస్తున్న ట్రైలర్ సినిమాపై ఆసక్తి పెంచేలా ఉంది.
నాగినీడు హరీశ్ పేరడి, పూర్ణిమ భాగ్యరాజ్, సత్యన్ ముఖ్యపాత్రలు పోషించారు. డబ్బింగ్, సెన్సార్ అనంతరం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

## యానిమల్ చిత్రంపై ఆగని విమర్శల
# దుమారం
### - జావేద్ అక్తర్....కిరణ్ రావులకు వంగా ఘాటు సమాధానం

'అర్జున్ రెడ్డి' చిత్రంతో దర్శకుడిగా నిరూపించుకున్నారు సందీప్‌రెడ్డి వంగా. అదే చిత్రాన్ని బాలీవుడ్‌లో కబీర్ సింగ్' టైటిల్‌తో తెరకెక్కించి అక్కడ కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా 'యానిమల్' చిత్రంతో మంచి విజయాన్ని అందుకొని మరో మెట్టు ఎక్కారు. అయితే ఈ చిత్రం ఎంతగా సక్సెస్ అయిందో అంతే విమర్శలు ఎదుర్కొంది. పలు సినీ సెలబ్రిటీలు యానిమల్ చిత్రాన్ని, చిత్ర దర్శకుడిని విమర్శిస్తూ మాట్లాడారు. ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ కూడా ఈ చిత్రం విడుదలైన కొన్ని రోజులకు ఈ సన్నివేశంపై పరోక్షంగా విమర్శించారు. ఇలాంటి చిత్రాలు సమాజానికి ప్రమాదకరమన్నారు. దీనిపై సందీప్ ఓ ఇంగ్లిష్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పందించారు. 'మీర్జాపుర్' సిరీస్‌లో ఎన్నో అభ్యంతరకరమైన పదాలున్నాయి. ఆ సినిమాను నిర్మించిన ఫర్హాన్ అక్తర్‌కు సలహా ఇవ్వమనండి. ప్రపంచంలో ఉన్న అసభ్య పదాలన్నీ ఈ చిత్రంలోనే ఉన్నాయి. నేను దాన్ని పూర్తిగా చూడలేదు. ప్రకటనల్లో వచ్చిన సీన్స్ చూసే వాంతి వచ్చిన ఫీలింగ్ కలిగింది. ముందు తన కుమారుడు నిర్మించే వాటిపై జావేద్‌ను శ్రద్ధపెట్టమనండి' అని ఘాటుగా సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలపై తీవ్రంగా చర్చ జరిగింది. ఇటీవల ఓ వేదికపై ఆమిర్‌ఖాన్ మాజీ భార్య కిరణ్ రావు కూడా పేరు చెప్పకుండా సందీప్‌రెడ్డి వంగాను విమర్శించారంటూ బాలీవుడ్‌లో వార్తలొచ్చాయి. దీనిపై సందీప్ పేరు ప్రస్తావన లేకుండా కిరణ్‌రావుకు కౌంటర్ ఇచ్చారు. నా సినిమాపై కామెంట్ చేసే ముందు మీ భర్త నటించిన 'దిల్' సినిమా ఓ సారి చూడండి' అని సమాధానమిచ్చారు. దీనిపై కిరణ్ రావు తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. 'నేను ప్రత్యేకించి సందీప్ చిత్రాల గురించి మాట్లాడలేదు. కొన్ని సినిమాల్లో స్త్రీలను కించపరిచేలా సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని అన్నాను. ఇదే విషయం నేను గతంలోనూ చాలా వేదికలపై మాట్లాడాను. నేను తన సినిమాల గురించే మాట్లాడుతున్నానని ఎందుకు ఊహించుకున్నారో నాకు తెలియదు. మీరు ఈ విషయం ఆయన్నే అడిగి తెలుసుకోండి' అని అన్నారు.



# అక్రమ నిర్మాణాలలో నెంబర్ వన్
# సికింద్రాబాద్ సర్కిల్

## పేరుకే నోటీసులు కూల్చివేతలు ఉండవు

- రెండు అంతస్తులకు అనుమతులు 5 అంతస్తుల నిర్మాణాలు
- బాధ్యతారాహిత్యంలో మునిగితేలుతున్న సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్
- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని అవినీతి అధికారులు
- జోనల్ కమిషనర్ మెమోలు జారీ చేసిన లెక్కచేయని వైనం
- న్యాక్ ఇంజనీర్లు నోటీసులు విధులు నిర్వహిస్తున్నారా ఖాళీగా కూర్చుంటున్నారా..?


ప్రజాప్రశ్న

లంచాలు పెట్టు,
అక్రమ అపార్ట్మెంట్లు కట్టు



**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోతుంది రహదారులు కాలనీలు అంటూ తేడా లేదు అధికారులకు మామూలు ఇస్తే ఏకంగా అపార్ట్మెంట్లు నిర్మించుకోవచ్చు. ఇక్కడ బిల్డర్లకు అక్రమ నిర్మాణాలు నిర్మించుకోవడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు రెడ్ కార్పెట్ వేస్తారు అందుకోసమే 150 గజాల స్థలాలలో అక్రమ సెల్లార్లు ఐదు అంతస్తుల అపార్ట్మెంట్లు దర్శనమిస్తాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు న్యాక్ ఇంజనీర్లు నోటీసులు జారీ చేస్తారు కానీ చర్యలు తీసుకోరు అదంతా ఒక లెక్క. రాజకీయ నాయకులు వీళ్ళకు తోడుగా ఉండి అవినీతి అక్రమాలను బ్యాలెన్స్ చేస్తారు ఇక స్థానిక ప్రజాప్రతినిధుల వాటాలు మాత్రం ఎప్పుడూ అప్పుడు అందాల్సిందే కొంతమంది స్థానిక ప్రజాప్రతినిధుల షాడోలుగా అవతారమెత్తి వస్తువులు దందా వాళ్లే చేస్తారు ఎందుకంటే వాళ్లకు ఆటలు అంటే ఇష్టం ఆడడానికి ఖర్చులు కావాలి కదా. అది కూడా అక్రమ నిర్మాణాల వద్ద నుండి షాడోలు వసూలు చేసుకుని మౌనంగా ఉంటారు వాళ్లకు ఏమైనా ఇబ్బందులు వస్తే అసలు పట్టించుకోరు వాళ్లకు కావాల్సిన లెక్క వాళ్ళు తీసుకొని కొత్త కొత్త కార్లు పెద్ద పెద్ద కార్లు కొనుక్కుంటారు పది సంవత్సరాల క్రితం వాళ్ల పరిస్థితి జీరో ఇప్పుడు మాత్రం కోట్లకు అధిపతిగా ఎదిగారు అంతా అక్రమ నిర్మాణాల మాయ. జిహెచ్ఎంసి నియమ నిబంధనలు తుంగలో తొక్కేస్తున్నారు టౌన్ ప్లానింగ్ అధికారులు. ఇంత జరుగుతున్న జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించకపోవడం చూస్తుంటే జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి అక్రమాలు ఉన్నత అధికారుల కనుసైగల్లో జరుగుతున్నాయా.? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయం పెంచవలసిన టౌన్



ప్లానింగ్ అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడుతూ వాళ్ళ సొంత ఆదాయం భారీగా పెంచుకుంటున్నారు. చైన్ మెన్ నుండి ఉన్నత అధికారి వరకు అక్రమ నిర్మాణాలలో హస్తం ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు స్పందించకపోవడం వెనుక లంచాలే కారణమని



స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు మామూళ్లకు అలవాటు పడి ప్రభుత్వ నియమ నిబంధనలను గాలికి వదిలేసారని అందుకోసమే నగరంలో ఎక్కడ చూసిన అధికారుల అవినీతి, బాధ్యతారాహిత్యమే కారణమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేయరా.?

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం కూల్చివేతలు చేయడం ఎప్పుడూ మానేశారా.? ఎందుకంటే ప్రతిదానికి ఒక లెక్క ఉంటుంది అలా లెక్కలు చూసుకుంటూ అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేయకుండా చోద్యం చూస్తూ అక్రమ సంపాదనను పెంచుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసులు జారీ చేసి ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం వెనుక ఏ ఏ అధికారికి ఎంత భారీ స్థాయిలో మామూళ్లు అందాయో అని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. చివరికి జిహెచ్ఎంసి కమిషనర్ సైతం అక్రమ నిర్మాణాలపై మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత అధికారులు కూడా అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపకుండా మౌనం వహించడం వెనక ఆర్థిక లావాదేవీలే కారణమన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### అక్రమ నిర్మాణాల అడ్డా సీతాఫలమండి డివిజన్..

సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకు చాలా తీవ్రంగా పెరుగుతున్నాయి తప్ప ఎక్కడ తగ్గడం లేదు. అధికారులు కేవలం నోటీసులు జారీ చేసి కావాల్సిన సెటిల్మెంట్లు చేసుకొని మనం వహిస్తున్నారని స్థానికుల ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### జిహెచ్ఎంసి ఆదాయానికి భారీగా గండి..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో సీతాఫలమండి డివిజన్ నందు 2 అంతస్తులకు అనుమతులు తీసుకొని 5 అంతస్తుల అపార్ట్మెంట్లు నిర్మించడం ఇక్కడ సర్వసాధారణం ఎందుకంటే ప్రజాప్రతినిధుల, అధికారుల కనుసైగల్లో మామూళ్ల అక్రమ నిర్మాణాలు జరిగిపోతునే ఉన్నాయి. ఇంత జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు 2 నోటీసులు జారీ చేసి కూల్చివేతాలు మానేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పక్కింటి నెంబర్ 44 టిఆర్టి క్వాటర్స్ 5 అంతస్తుల అక్రమ అపార్ట్మెంట్ ఎలాంటి నియమ నిబంధనలు పాటించకుండా నిర్మిస్తున్నారని దానితోపాటు పక్కింటి నెంబర్ 12-10-403/ఎ/4 అక్రమ అపార్ట్మెంట్ 5 అంతస్తుల నిర్మాణం జరుగుతున్నది, ఉప్పర్ బస్తీలోని పక్కింటి నెంబర్ 12- 11- 9 అనుమతులు లేకుండా 5 అంతస్తులు నిర్మించారని అక్రమంగా నిర్మించిన ఈ నిర్మాణమును కూల్చివేతలకు రాజకీయ నాయకులు అడ్డుకు రావడం విడ్డూరంగా మారింది. ఈ అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు రెండు నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకున్నారు తప్ప కూల్చివేతలు చేయలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత భారీ అక్రమ నిర్మాణాల వెనుక అధికారులకు లంచాల రూపంలో లక్షల నజరానా అందుతుందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా అధికారులు సిబ్బంది అక్రమాలకు అవినీతికి పాల్పడడంతో జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాల అభివృద్ధి బాగానే జరుగుతున్న ప్రభుత్వానికి రావలసిన ఆదాయం మాత్రం పూర్తిగా కుంటుబడిపోతుంది. ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టనట్లు ప్రభుత్వ ఆదాయానికి నష్టం జరుగుతున్న చోద్యం చూడడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతిపై చర్యలు తీసుకుంటారో లేక వదిలేస్తారొ వేచి చూద్దాం.

## సీఎంని కలిసిన కేంద్ర మాజీ మంత్రి
# కమలా కుమారి వారసులు

- మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రితో భేటీ
- శుభాకాంక్షలు చెప్పిన టీపీసీసీ సీనియర్ నేత కె.కల్పన
- హాజరైన రాజ్ భవన్ వైద్యులు డా.కె.రజినీ, ఎన్ఆర్ఐ కె.కిరణ్

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ కాంగ్రెస్ కమిటీ సీనీయర్ నాయకురాలు కర్రెద్దుల కల్పన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.
కేంద్ర మాజీ మంత్రి కరెద్దుల కమలాకుమారి పెద్ద కుమార్తె కర్రెద్దుల డా.రజినీతో పాటు సోదరుడు కర్రెద్దుల కిరణ్ సోదరి కల్పన వెంట ఉన్నారు.

### పీవీ కేబినెట్'లో కమలా కుమారి సేవలు భేష్..

తెలుగు రాష్ట్రాల్లోనే సీనియర్ మహిళా పార్లమెంటేరియన్'గా, మహిళా కేంద్ర మంత్రిగా, దివంగత కమలా కుమారి విశేషమైన పేరు ప్రఖ్యాతలను తెచ్చుకున్నారు.
కర్రెద్దుల కమలకుమారి తొలిసారిగా 1989లో 9వ లోకసభకు ఎన్నికయ్యారు. రెండోసారి 10వ లోకసభకు భద్రాచలం లోకసభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పక్షాన పోటీ చేసి ఎన్నికయ్యారు. 1991లో కేంద్ర ప్రభుత్వంలో సహాయ మంత్రిగా పదవీ బాధ్యతలను సమర్థంగా నిర్వహించి తెలుగు రాష్ట్రాల మహిళల పక్షాన కేంద్రంలో పనిచేశారు.

### సోనియా గాంధీని మెప్పించిన కమలా కుమారి..

దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వం ద్వారా ప్రజలకు ఉత్తమ



సేవలు అందించిన కమలా కుమారి విధేయత సోనియా గాంధీనే మెప్పించింది. ఫలితంగా ఎస్సీ కమిషన్ సభ్యురాలిగా కేబినెట్ ర్యాంక్ కలిగిన పదవితో సత్కరించింది. కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక 2014 జూలై 27న తుది శ్వాస విడిచారు.

## భువనగిరి ఎస్సీ హాస్టల్
# సందర్శించిన కవిత

- మా డిమాండ్‌కు తలొగ్గి విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**భువనగిరి (ప్రశ్న న్యూస్):** భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో విద్యార్థినుల ఆత్మహత్యపై ఆలస్యంగానైనా.. తమ డిమాండ్‌కు స్పందించి దర్యాప్తునకు విచారణ అధికారిని నియమించినందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత 'ఎక్స్'ట్విటర్ వేదికగా ధన్యవాదాలు తెలిపారు. నిష్పక్షపాతంగా, లోతుగా విచారణ జరిపించి కాలయాపన చేయకుండా ఇద్దరు బాలికల మరణానికి కారకులైన దోషులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను' అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) భువనగిరిలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఉంటూ భువనగిరి పట్టణంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. అయితే శనివారం సాయంత్రం ఆ ఇద్దరు విద్యార్థినిలు వారు ఉండే హాస్టల్ గదిలో ఫ్యాన్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. భువనగిరి ఎస్సీ బాలికల హాస్టల్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మంగళవారం ఉదయం సందర్శించారు. పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ఎస్సీ హాస్టల్లోని ఒకే గదిలో ఆత్మహత్య చేసుకున్న ఘటనపై కవిత ఆరా తీశారు. ఘటన జరిగి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవిత మండిపడ్డారు. కవిత హాస్టల్‌ను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం కమిటీ వేస్తున్నట్లు ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా కవిత ట్వీట్ చేశారు. ఇద్దరు బాలికలు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై తమ డిమాండ్‌కు స్పందించి.. ఆలస్యంగానైనా దర్యాప్తునకు విచారణ అధికారిని నియమించినందుకు ధన్యవాదాలు అని కవిత తన ట్వీట్‌లో పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా, లోతుగా విచారణ జరిపించి కాలయాపన చేయకుండా ఇద్దరు బాలికల మరణానికి కారకులైన దోషులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## టీఎస్ ఈఏపీసెట్
# షెడ్యూలు విడుదల

- ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్
- 26 నుంచి ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులు స్వీకరణ
- మే 9 నుంచి 12 వరకు పరీక్షలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మా, అగ్రికల్చర్ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న 'టీఎస్ ఈఏపీసెట్ షెడ్యూలు విడుదలైంది. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం ఫిబ్రవరి 21న ఈఏపీసెట్ నోటిఫికేషన్ వెలువడనుంది. ఫిబ్రవరి 26 నుంచి ఏప్రిల్ 6 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 9 నుంచి 12 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మే 9 నుంచి 11 వరకు ఎంసెట్ ఇంజినీరింగ్ కోర్సులకు ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించనున్నారు. అలాగే మే 12న అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ ప్రవేశ పరీక్ష జరగనుంది. ఉన్నత విద్యామండలి ఇటీవలే ఎంసెట్ పేరును ఈఏపీసెట్‌గా మార్చిన సంగతి తెలిసిందే. జేఎన్టీయూ హైదరాబాద్ పరీక్షలు నిర్వహించనుంది. ఇతర ఉమ్మడి ప్రవేశ పరీక్షల షెడ్యూలు ఇలా..ఉన్నాయి.టీఎస్ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 6న నిర్వహించనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరీక్ష జరగనుంది. బీఈడీ కోర్సులో ప్రవేశాలకు ఉద్దేశించిన టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష మే 23న జరగనుంది. నల్గొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఈ పరీక్షను నిర్వహించనుంది. రాష్ట్రంలోని లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ లా సెట్ 2024 పరీక్షను జూన్ 3న నిర్వహించనున్నారు. అదే విధంగా పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం ఎల్ఎల్ఎం ఎంట్రెన్స్ టెస్టును కూడా అదేరోజు నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ ఎల్‌సెట్‌లను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్దేశిరచిన 'టీఎస్ ఐసెట్' ప్రవేశ పరీక్షను జూన్ 4, 5 తేదీల్లో నిర్వహించనున్నారు. కాకతీయ యూనివర్సిటీ నిర్వహణలో ఈ కామన్ ఎంట్రెన్స్ టెస్టు జరగనుంది. ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కోసం ఉద్దేశించిన టీఎస్ పీజీఈసెట్ పరీక్ష జూన్ 6 నుంచి 8 వరకు నిర్వహించనున్నారు. హైదరాబాద్ జేఎన్టీయూ పరీక్ష నిర్వహించనుంది. బీపీఎడ్, డీపీఎడ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే 'టీఎస్ పీఈసెట్' పరీక్షను జూన్ 10 నుంచి 13 మధ్య నిర్వహించ నున్నారు. శాతవాహన యూనివర్సిటీ పరీక్ష నిర్వహణ బాధ్యతలు చేపట్టింది

## గ్యారంటీల పేరుతో గారడీ చేస్తున్నారు

- రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** గ్యారంటీల పేరుతో రాహుల్ గాంధీ తెలంగాణలో గారడీ చేస్తున్నారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్? రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్ పేటలో బీజేపీ గావ్? చలో(పల్లెకు పోదాం) అభియాన్ కార్యక్రమంలో కిషన్? రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి డిల్లీకి, హైదరాబాద్ కు తిరుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూలు చేసి డిల్లీకి సూట్ కేసులు మోస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని, రాహుల్ గాంధీపైన దేశ ప్రజలకు విశ్వాసం లేదన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ యంత్రాంగంలో 95శాతం నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికలు మోదీ కోసం కాదు దేశ భవిష్యత్తు కోసమన్నారు. పార్టీ, పార్టీ నాయకుడి కంటే దేశం, దేశ ప్రజలు మాకు ముఖ్యమన్నారు. దేశ వ్యాప్తంగా 24గంటల పాటు గ్రామాల్లో ఉండాలని పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుందని, జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా సహా అందరూ గ్రామాలను సందర్శిస్తున్నారని తెలిపారు. రైతులు, మహిళలు, రైతు కూలీలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సమావేశం అవుతున్నామన్నారు. గ్రామంలోని రాజకీయ పరిస్థితులు, పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం చేయడం కార్యక్రమం లక్ష్యమన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో పల్లెకు పోదాం.. అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పేద ప్రజల అభివృద్ధి, మహిళా సాధికారత, శాంతి భద్రతల కోసం దేశంలోని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జాతీయ రహదారులతో దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం అనుసంధానం చేసిందని తెలిపారు. స్వతంత్రం వచ్చిన నాటి నుంచి 2014వరకు తెలంగాణలో 2400కిలో మీటర్లు జాతీయ రహదారి ఉండేది.. మోదీ వచ్చాక 5 వేల కిలో మీటర్లు దాటిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాజపాను విజయపథంలో నడిపించాలని తెలిపారు. నరేంద్ర మోదీ పార్లమెంట్లో అద్భుతంగా ప్రతిపక్షాల నోరు మూపించారని కీలక వ్యాఖ్యలు చేసారు. నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని భూ ప్రపంచంలో అవినీతి చేసిందని ఎవరూ అనలేరన్నారు. నరేంద్ర మోదీకీ ఎన్ని ఓట్లు, సీట్లు వస్తాయని దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో 25మందిని కొత్త వారిని చేర్పించుకోవాలని, ప్రతి ఇంటింటికీ తిరగాలి పార్టీలోకి ఆహ్వానించాలన్నారు. పోలింగ్ బూత్ కమిటీలు వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ నమో యాప్ చూడాలి.. నమో యాప్ లో అన్ని అంశాలు పొందుపరిచామన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో నిత్యావసర ధరలను తగ్గించగలిగామని.. నిత్యావసర ధరలపైన ప్రతిపక్షాలు ప్రశ్నించింది లేదన్నారు. ఇతర పార్టీల్లో యాక్టివ్ గా లేని వాళ్ళను పార్టీలో చేర్చుకోవాలని తెలిపారు. కమ్యూనిజం కనుమరుగైంది.. తెలంగాణ పేరు తొలగించిన రోజే కేసీఆర్ పార్టీ ఖతమైందని కీలక వ్యాఖ్యలు చేశారు. భాజపాకు కనుచూపు మేరల్లో కూడా కాంగ్రెస్ పార్టీ లేదన్నారు.పోలింగ్ బూత్ లో వంద ఓట్లు పోలైతే.. 51 ఓట్లు భాజపాకు రావాలన్నారు. 70శాతం ఓట్లు తెచ్చిన బూత్ నాయకులను సన్మానిస్తామన్నారు. ముస్లిం మహిళల ఓట్లను కూడగట్టుకొని మెజార్టీ తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే మహిళలను వంట ఇంటి కుందెల్లుగా, పిల్లలను కనే యంత్రాలుగా తయారు చేస్తుందన్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588